అణగారిన వర్గాల పిల్లల అభ్యున్నతికి కృషి

మంత్రి సత్యవతిరాథోడ్

జిన్నారం, ఆగష్టు 18, ప్రభాతవార్త: మండల కేంద్రంలో గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో వజ్రోత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్రీడా పోటీలకు బహుమతి ప్రదానోత్సవానికి రాష్ట్ర గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, గిరిజన సంక్షేమ అడిషనల్ డైరెక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ పాఠశాలల కోసం నిధులు వెచ్చించి ఉన్నతమైన విద్యను అందిచడంలో కీలక పాత్ర పోషిస్తుందని, గతంలో 200 సంక్షేమ పాఠశాలలు ఉంటే రాష్ట్రం ఏర్పడ్డాక 1000 గురుకుల సంక్షేమ పాఠశాలలు ఏర్పాటుచేసుకొని అందులో అనగారిన వర్గాల పిల్లల అభ్యున్నతికి విద్యకు కృషి చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పలలు అందుతున్నాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నగేష్, ఆర్‌సియు ఇన్చార్జ్ కళ్యాణి, ఇంచార్జ్ ప్రిన్సిపల్ సాంబయ్య నాయక్, కేఫిన్ టెక్ సంస్థ ప్రతినిధులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా అందె అశోక్

చేర్యాల, ఆగస్టు 18, ప్రభాతవార్త :

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులుగా మండల పరిధిలోని అకునూర్ గ్రామానికి చెందిన అందె అశోక్‌ను 2వ సారి ఏగ్రీవంగా ఎన్నికైనట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ప్రకటించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శివానుభవ మండపంలో జరిగిన సీపీఐ జిల్లా 3వ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా అందె అశోక్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలను ముందుకు తీసుకెళ్తూ స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత పటిష్టం చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయడమే సీపీఐ లక్ష్యమన్నారు. తనపై నమ్మకం ఉంచి రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న నాయకులు, ఎన్నికకు కృషి చేసిన చాడ వెంకటరెడ్డి, మంద పవన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

జెండా ఊపి 5కే రన్‌ను ప్రారంభిస్తున్న శ్వేత

ఆరోగ్యమే మహాభాగ్యం : సీపీ శ్వేత

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

ఎవరి ఆరోగ్యం వారి చేతిలోనే ఉంటుందని.. మందులకు దూరంగా వాకింగ్, రన్నింగ్, యోగాలాంటివి చేయడంతో పాటు మిత ఆహారం తీసుకోవడం ముఖ్యమని సీపీ ఎన్.శ్వేత సూచించారు. వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా పోలీసుఅధికారులు,సిబ్బందికి చిన్నకోడూరు మండల పరిధిలోని రంగనాయకసాగర్ ప్రాజెక్టుపై నిర్వహించిన 5 కేను ఆమె జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాదించవచ్చునని ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు.సమాజంలో డబ్బులు లేకున్నా బతకవచ్చు కానీ ఆరోగ్యంగా లేకపోతే చాలా కష్టాలు వస్తాయన్నారు. 5 కే రన్‌లో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. రన్‌లో పాల్గొన్న వారికి నాణ్యమైన స్టీల్ వాటర్ బాటిల్స్‌ను అందజేశారు. 5కే రన్‌లో మొదటి స్థానంలో టి.నవీన్ ఏఆర్ కానిస్టేబుల్, ద్వితీయ స్థానంలో వి.భాస్కర్ ఏఆర్ కానిస్టేబుల్, తృతీయ స్థానంలో సిహెచ్.సతీష్ ఏఆర్ కానిస్టేబుళ్లు నిలిచారు. అలాగే మహిళా విభాగంలో ప్రథమ స్థానంలో కె.లావణ్య ఏఆర్ కానిస్టేబుల్, ద్వితీయ స్థానంలో పుష్ప మహిళ ఆర్ఎస్ఐలు నిలిచారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడి మ్న్ సందెపొగు మహేందర్, ఏఆర్ అడిషనల్ డీసీపీలు రాంచంద్రారావు, సుభాష్‌చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ చల్లా దేవరెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ ఫణిందర్, పోలీసు అధికారులు నాగేశ్వరరావు, రఘుపతిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొద్దాం

డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి

మాణిక్యం ఠాగూర్‌ను కలిసిన డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 18, ప్రభాతవార్త: ఏఐసీసీ పిలుపు మేరకు జిల్లాలో కొనసాగిన పాదయాత్ర విజయవంతం కావడంతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జి మాణిక్యం ఠాగూర్‌ను డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డిని అభినందించారు. గురువారం హైదారాబాద్‌లోని గాంధీభవన్‌లో పాదయా త్ర విజయవంతం కావడంతో మాణిక్యం ఠాగూర్‌ను నర్సారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని మాణిక్యం ఠాగూర్ సూచించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతి కార్యకర్త ఎప్పటికప్పుడు పోరాటాలుచేస్తూ పార్టీని పటిష్టం చేద్దామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రజలు విశ్వసించడం లేదని రాబోయేరోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చితీరు తుందన్నారు. ఏఐసీసీ, టిపిసిసి ఇచ్చే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లాలో పూర్వవైభవం తెచ్చేలా పని చేద్దామన్నారు.

మెదక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

తిరుపతిరెడ్డిని సన్మానిస్తున్న మాణిక్యం ఠాగూర్

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 18 ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఏఐసీసీ ఇంచార్జి మాణికం ఠాగూర్, మాజీ ఎమ్మెల్సీ బోస్ రాజు, మాజీ ఎమ్మెల్యే నదీమ్ జావిద్, రోహిత్ చౌదరి ఆధ్వర్యంలో గురువారం పార్టీ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్‌లోనే మెదక్ నియోజకవర్గంలో అత్యధికంగా సభ్యత్వాలు చేయడం, అలాగే అజాదీకా గౌరవ్ యాత్రను పెద్దఎత్తున నిర్వహించిన సందర్భంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంతారెడ్డి తిరుపతిరెడ్డి సన్మానించడం జరిగింది. పార్టీలో ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందని, రాబోయే రోజుల్లో కూడా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని వారు తెలిపారు.

కేసుల దర్యాప్తులో అలసత్వం వద్దు

-జిల్లా ఎస్పీ యం రమణకుమార్

సంగారెడ్డి టౌన్, ఆగస్టు 18, ప్రభాతవార్త: కేసుల దర్యాప్తులో అలసత్వం వహించవద్దని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ యం రమణకుమార్ సూచించారు. గురువారం సంగారెడ్డిలో నెలవారి క్రైమ్ రివ్యూ సమావేశం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రమణకుమార్ పోలీసు అధికారులకు పలు సూచనలు చేస్తూ తప్పులు చేసిన వారికి శిక్షలు పడేలా చూడాల్సిన అవసరం పోలీసు అధికారులపై ఉందన్నారున. మహిళలు, మైనర్ బాలికలపై జరుగుతున్న శారీరక, మానసికదాడుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. నేరాల అదుపులో భాగంగా ఆయా సబ్ డివిజన్‌లలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించాలని డిఎస్‌పిలకు సూచించారు. కార్యక్రమంలో సంగారెడ్డి, పటాన్‌చెరువు, జహీరాబాద్ డిఎస్‌పిలు రవీంద్రారెడ్డి, భీమ్‌రెడ్డి, రఘు, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ మహేష్ గౌడ్, జిల్లా ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలు, ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ రమణకుమార్

ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయుడు పాపన్నగౌడ్

ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ అర్బన్, ఆగస్టు 18 ప్రభాతవార్త: గురువారం సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ 372వ జయంతిని పురస్కరించుకొని మెదక్ పట్టణంలోని రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఉన్న పాపన్నగౌడ్ విగ్రహానికి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ పాపన్నగౌడ్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. పాపన్న గొప్ప ధీరుడు, ధీశాలి, విప్లవకారుడు, యోధులు, బహుజనసాధనకు కృషి చేశారని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రమేష్, జిల్లా బీసీ సంక్షేమాధికారి కేశరాం, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ రజాక్, మెదక్ మున్సిపల్ చైర్మన్ టి. చంద్రపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మెదక్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ నాయకులు మెట్టు గంగారాం, మెదక్ ఎంపీపీ యమున, గౌడ సంఘం నాయకులు కృష్ణాగౌడ్, సురేందర్‌గౌడ్, బాలాగౌడ్, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణగౌడ్, శ్రీనివాస్, సమీయోద్దీన్, గీత కార్మికులు, అధికారులు, సిబ్బంది, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో...

మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో గురువారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 372వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరీష్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, ప్రతిమ సింగ్, జిల్లా ఎక్సైజ్, ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ రజాక్, జిల్లా బీసీ సంక్షేమాధికారి కేశరాం, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు, గీతా కార్మికులు, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

కలెక్టరేట్‌లో పాపన్నగౌడ్‌కు నివాళులర్పిస్తున్న కలెక్టర్ హరీష్, ఇతర అధికారులు

చిన్నప్పటి నుంచే పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలి

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటీ రోజాశర్మ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

రాష్ట్ర సర్కారు గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తీసుకరావడానికి ఎంతో కృషి చేస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా మూడు రోజులుగా నిర్వహించిన జిల్లా స్థాయి ఫ్రీడమ్ కప్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రీడమ్ కప్ పోటీలలో గెలుపొందిన విజేతలకు మెమోంటోలను సీపీ ఎన్.శ్వేత, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సుతో కలిసి అందించారు. అనంతరం అమె మాట్లాడుతూ అరోగ్యంగా ఎదిగేందుకు పిల్లలకు చిన్నప్పటొ నుంచి క్రీడలలో ప్రత్యేక తర్ఫీదు ఇవ్వాలన్నారు. జిల్లాలో క్రీడలను ప్రోత్సహించడానికి మంత్రి తన్నీరు హరీష్‌రావు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. దేశంలో పుట్టడం మన అందరి అదృష్టమని దేశం గర్వపడేలా ప్రతి ఒక్కరూ ఉత్తమ పౌరులుగా మెలగాలన్నారు. భారత స్వాతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా గ్రామీణ క్రీడాలను నిర్వహించిన సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సీపీ ఎన్.శ్వేత మాట్లాడుతూ ఎలాంటి అనారోగ్యాల బారిన పడకుండా ప్రతి నిత్యం 30 నిమిషాల పాటు వ్యాయమం చేయాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడి మ్న్ సందెపోగు మహేందర్, ఏసీపీ చల్లా దేవరెడ్డి, డిపిఓ దేవకీదేవి, జిల్లా యువజన క్రీడలశాఖ అధికారి నాగేందర్, టిఎన్జీవోలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు మెమోంటోలు అందిస్తున్న జడ్పీ చైర్మన్, సీపీ శ్వేత

విజేతలు వీరే..

స్వాతంత్ర వజ్రోత్స వాల్లో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడ పోటీలలో విజేతలు వీరే..వాలీబాల్ విన్నర్ టీం సిద్దిపేట డివిజన్ కెప్టెన్ మహమ్మద్ అలీ, మల్లేశం, సురేష్, మహేందర్, స్వామి, పర్శరాములు, భూమలింగం, రవి, వాలీబాల్ రన్నర్ టీం రామకృష్ణ రిజర్వ్ ఇన్స్‌పెక్టర్, టీం సభ్యులు, బ్యాట్మెంటన్ విన్నర్‌టీం జగన్, సంతోష్, బ్యాట్మెంటన్ రన్నర్ టీం నవీన్‌కుమార్, సాయి కుమార్, క్రికెట్ విన్నర్ టీం హుస్నాబాద్ డివిజన్ సీఐ రఘు టీం సభ్యులు విజేతలుగా నిలిచారు. రన్నర్ టీం సిద్దిపేట ఏఆర్ రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్‌రెడ్డి, ధరణికుమార్, టగ్గ ఫర్ విన్నర్ టీం సివిల్ పోలీసులు టూ టౌన్ సీఐ రవికుమార్, సీఐ రూరల్ జానకీరామ్‌రెడ్డి, టీం సభ్యులు, టగ్గ ఫర్ రన్నర్ టీం సిద్దిపేట ఏఆర్ పోలీసులు ఆర్ఐ శ్రీధర్‌రెడ్డి, టీం సభ్యులు విజేతలుగా నిలిచారు.

బాలకవి సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

కవి సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులకు సన్మానం

పాపన్నపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త: తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో నిర్వహించిన బాల కవిసమ్మేళంలో మండల విద్యార్థులు పాల్గొన్నారు. హైద్రాబాద్‌లోని సరస్వతి పరిషత్‌లో నిర్వహించిన సమావేశంలో మండలంలోని పాపన్నపేట, కుర్తివాడ, హవేలిఘనపూర్ పాఠశాలలకు చెందిన 12మంది విద్యార్థులు పాల్గొన్నారు. దేశభక్తిపై కవితలు ఆలపించి ప్రశంసలు అందుకున్నారు. సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులను ఫుడ్‌కార్పోరేషన్ చైర్మన్ రాజీవ్ సాగర్ శాలువాలతో సత్కరించి మెమోంటో, ప్రశంసా పత్రాలు అందచేశారు. విద్యార్థుల వెంటుపాధ్యాయులు అంజాగౌడ్, వీరేశం,రమేష్ చకౌదరి, శశికుమార్‌లు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి కోకో జట్టు విజేత న్యాల్‌కల్

-విజేతలకు బహమతులు అందించిన కలెక్టర్

న్యాల్‌కల్, ఆగస్టు 18, ప్రభాతవార్త: స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురష్కరించుకుని నిర్వహించిన జిల్లా స్థాయి కోకో పోటీల్లో న్యాల్‌కల్ మండల జట్టు విజేతగా నిలచిందని ఎంపిఓ నాగభూషణం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజేతగా నిలిచిన మండల జట్టుకు జిల్లా కలెక్టర్ బహుమతులు అందించి శుభాకాంక్షలు తెలిపారన్నారు.

కోకో విజేత విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

350 ఏళ్ల క్రితమే బహుజన రాజ్యాన్ని స్థాపించిన పాపన్నగౌడ్

జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

బహుజన విప్లవకారుడు, 350 ఏళ్ల క్రితమే బహుజన రాజ్యాన్ని స్థాపించిన గొప్పవీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పాపన్నగౌడ్ 372వ జయంతి సందర్భంగా గురువారం బిసి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలువేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యమాల గడ్డ తెలంగాణ అన్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు పల్లె బాలకిషన్‌గౌడ్, కోహెడ కొమురయ్య, అరుణ్‌గౌడ్, మహదేవ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, గుడాల గణేష్‌గౌడ్, గొట్టిపర్తి రాజుగౌడ్, బాలేష్‌గౌడ్ తదితరులు మాట్లాడుతూ కల్లు గీత కార్మికులు ప్రమాదవశాత్తు మృతి చెందితే ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షల ఎక్సి గ్రేసియా ను రూ.10 లక్షలకు పెంచాలన్నారు. గౌడ కులస్తు లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి సంక్షేమ కార్యక్ర మాలు చేపట్టాలని, ట్యాంక్‌బండ్‌పై పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో బిసి కార్పోరేషన్ అసిస్టెంట్ అఫీసర్ మురళి పాల్గొన్నారు.

పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న రోజాశర్మ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

తొలి బహుజన చక్రవర్తి పాపన్నగౌడ్

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ

తొలి బహుజనచక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్సాన్‌పల్లి రోడ్డులో గల పాపన్నగౌడ్ చౌరస్తాలో ఆయన 372వ జయ ంతి సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం జిల్లా కమిటీ, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమంలో ఆమె పాల్గొని పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాపన్నగౌడ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజ నర్సు, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి తదితరులు పాపన్న విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురి సన్మానించారు. కార్యక్రమ ంలో టి.గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు పల్లె బాలకిషన్‌గౌడ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, టిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు వినోద్‌గౌడ్, వడ్ల కొండ సాయి, తాడూరి సాయి, సిద్దిపేట గౌడ సంఘం పాలకవర్గంసభ్యులు, అసోషియేషన్ సభ్యులు, గౌడ కులస్తులు, కార్మికులు పాల్గొన్నారు.

డిసిసి ఎస్సీసెల్ ఆధ్వర్యంలో..

డిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ బొమ్మల యాదగిరి ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ 372జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్సాన్‌పల్లి రోడ్డులోని పాపన్న చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం.డి.కలీమొద్దీన్,

సంగారెడ్డిలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో అధికారికంగా

సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 18, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహరాజ్ 372వ జయంతి వేడుకలను అధికారికంగా జరపడం సంతోషంగా ఉందని కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ పేర్కొన్నారు. గురువారం ఆడిటోరియం, ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారి జగదీష్ నిర్వహించిన పాపన్నగౌడ్ జయంతి ఉత్సవంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ వజ్రోత్సవాల సమయంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి జరుపుకోవడం చాల ఆనందంగా ఉందన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న 12 వేల మందితో సైన్యాన్ని ఏర్పాటు చేసి, కోటలను నిర్మించి రాజ్యాన్ని పరిపాలించడని చెప్పారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి మాట్లాడుతూ పాపన్న చూపిన మార్గం అందరికి ఆదర్శప్రాయమన్నారు. ప్రభుత్వము ఆధ్వర్యంలో జయంతి జరుపుకోవడం మన అందరిని మనం గౌరవించుకోవడం అవుతుందని, ఆయన ఆశయ సిద్ధికి కృషిచేద్దామన్నారు. టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు నక్క నాగరాజ్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారికంగా పాపన్న జయంతిని జరిపినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాజ్యాధికారం కోసం కుట్రలు, హత్యలు, అంతర్గత కుమ్ములాటలు కొనసాగుతున్న తరుణంలో పాపన్న చేసిన కృషి ఫలితంగా ఆనాటి సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు మారాయన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మిరవి మాట్లాడుతూ పాపన్న చూపిన మార్గంలో అందరు నడవాలన్నారు. అదనపు కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ పాపన్న గౌడ్ కులస్థలకు చేసిన సేవలు ఎనలేనివన్నారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జగదీష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గౌడ్‌లకు, కల్లుగీత కార్మికులకు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అందరికి సర్దార్ సర్వాయి పాపన్న మెమెంటోను, శాలువాలతో అందరిని సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు గౌడ్, జెడ్పిటీసీ మనోహర్ గౌడ్ సహాయ వెనుకబడిన తరగతి అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి, ఎఓ వెకంటనర్సమ్మ, జిల్లా వసతి గృహ సంక్షేమాధికారుల సంఘం వసతి గృహ రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ గౌస్, జిల్లా అధ్యక్షులు క్రిష్ణ, సంక్షేమాధికారులు, నాల్గోవ తరగతి సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, గౌడ కులస్థుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజన కార్మికులకు బకాయిలను చెల్లించాలి

టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి విద్యాసాగర్

రాయపోల్, ఆగస్టు 18 ప్రభాతవార్త : మధ్యాహ్నం భోజన కార్మికులకు వెంటనే పెండింగ్ బకాయిలను చెల్లించాలని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి విద్యాసాగర్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న మద్యాహ్న భోజన కార్మికులకు గత ఏప్రిల్ నుండి ఇప్పటి వరకు బిళ్లలు చెల్లించలేదని, దింతో వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు.కొందరూ కార్మికులు తమ బంగారంను తాకట్టు పెట్టి సామాగ్రిని తీసుకువస్తున్నరని అన్నారు.ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి పెండింగ్ బిళ్లలను సకాలంలో చెల్లించి మధ్యాహ్న భోజన పథకంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.

మాట్లాడుతన్న విద్యాసాగర్

బైక్‌ను ఢీకొట్టిన ట్రాక్టర్.. విద్యార్థిని మృతి

గజ్వేల్, ఆగస్టు 18 (ప్రభాతవార్త):

బైక్‌ను ట్రాక్టర్ ఢీకొట్టడంతో విద్యార్థిని మృతిచెందిన సంఘటన గజ్వేల్ పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం గజ్వేల్ మండలం అక్కారం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి బుడిగె యాదగిరి తన కుమార్తె ఐశ్వర్య(12) గజ్వేల్ పట్టణంలోని మోడల్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతుంది. కాగా గురువారం ఉదయం 9 గంటల ప్రాంతంలో ద్విచక్ర వాహనంపై పాఠశాలలో ఐశ్వర్యను దింపడానికి వస్తుండగా పట్టణంలోని ఐఓసీ కార్యాలయం వద్దకు చేరుకోగానే వెనుక నుండి ట్రాక్టర్ బైక్‌ను ఢీకొంది. దీంతో ఐశ్వర్య ట్రాక్టర్ కింద పడగా యాదగిరి పక్కన పడ్డాడు. ఐశ్వర్య తలపై నుండి ట్రాక్

మాట్లాడుతున్న బిజెపి జిల్లా సహ ఇంచార్జి అట్లూరి

పార్టీని బలోపేతానికి కృషిచేద్దాం

-ముఖ్య నాయకులకు బిజెపి జిల్లా సహ ఇంచార్జి

జహీరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: పార్టీని శక్తివంతంగా మార్చుకోవాల్సిన అవసరం ప్రతి కార్యకర్తపై ఉందని భారతీయ జనతా పార్టీ జిల్లా సహ ఇంచార్జి అట్లూరి రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన అసెంబ్లి నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల స్థాయి సమావేశానికి రామకృష్ణ ముఖ్య అతథిగా హాజరై కార్యకర్తలకు పలు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ అసెంబ్లిలోని అన్ని బూత్ కమిటీలను, మండల మోర్చాల కమిటీలను బలోపేతం చేసి పార్టికి వైభవం తీసుకురావాలన్నారు. వచ్చే పార్లమెంట్, అసెంబ్లి ఎన్నికల్లో బిజెపిని గెలింపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని మరిచి కుటుంబ పాలనే లక్ష్యంగా పనిచేస్తోందని ఆరోపించారు. అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత టిఆర్ఎస్‌కే దక్కుతుందని విమర్శించారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్, రాష్ట్ర నాయకులు జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సుధీర్ బండారి, నాయకులు మల్లికార్జున్‌పాటిల్, మండల అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, ఏక్‌నాథ్ పాటిల్, మనోహర్, అడివన్న, సోమ అనీల్, అశోక్, జగన్నాథ్, బాల్‌రాజ, బాల్‌రెడ్డి, సురేష్‌పూరి పాల్గొన్నారు.

బిజెపి గూటికి కాంగ్రెస్ నేత....

సదాశివపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త: సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు శివరాజ్‌పాటిల్ త్వరలో బిజెపి పార్టీలో చేరనున్నారు. కమలం గూటికి చేరటానికి ఇప్పటికే రాష్ట్ర నాయకులతో పాటు బిజెపి జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి రాజేశ్వర్‌దేశ్‌పాండేతో చర్చలు జరిగిన తరువాత శివరాజ్‌పాటిల్ బిజెపిలో చేరేందుకు సిద్ధమయ్యారు. శివరాజ్‌పాటిల్ బండి సంజయ్ సమక్షంలో బిజెపిలో చేరడం దాదాపు ఖరారైంది. ఈ నెల చివరివారంలో బండి సంజయ్ పాదయాత్రలో శివరాజ్‌పాటిల్ తన అనుచరులతో పాటు కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలకు చెందిన కొందరు సర్పంచులు, ఎంపిటిసిలు బిజెపిలో చేరడం ఖాయమైందని సమాచారం. ఈ విషయమై కొన్ని రోజులుగా ఆ పార్టీతో రాజకీయ చర్చ జరుగుతుంది. ఇప్పటికే తన అనుచరులతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రధాన మంత్రి చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను చూసి బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని శివరాజ్‌పాటిల్ పేర్కొన్నారు.

గురుకుల కళాశాలలో చేరేవారి నుంచి దరఖాస్తులు ఆహ్వానం

కంగ్టి, ఆగష్టు 18, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని నూతనంగా ఏర్పాటైన గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో సీఈసీ, హెచ్‌ఈసీ గ్రూపులలో చేరడానికి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాయ్ గురువారం ఒక ప్రకటలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022-23 విద్యా సంవత్సరంలో స్పాట్ అడ్మిషన్లకు పదవ తరగతి ఉత్తీర్ణులైన ఎస్టీ విద్యార్థులు, ఎస్సీ, బీసీ, ఓసీ అభ్యర్థులకు పరిమితమైన సీట్లను దరఖాస్తులను ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయం మానసహిల్స్ రాజేంద్రనగర్ వద్ద సంబంధిత పత్రాలలో ఈ నెల 22వ తేదీ నాడు హాజరు కావాలని ప్రిన్సిపల్ కోరారు. ఈ అవకాశాన్ని గమనించి ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9849328298, 9885427241 నెంబర్‌లకు సంప్రదించాలని పేర్కొన్నారు.

సిఎం కెసిఆర్ నాయకత్వంలో గ్రామాలకు మహర్థశ

ఎమ్మెల్యే జిఎంఆర్

పాలకవర్గన్ని అభినందిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

అమీన్‌పూర్, ఆగస్టు 18, ప్రభాతవార్త: కష్టపడే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో పల్లెలు ప్రగతి పథకంలో దూసుకెళ్తున్నాయని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. జిల్లాలో ఉత్తమ గ్రామపంచాయతీలుగా అవార్డు అందుకున్న అమీన్‌పూర్ మండలం జానకంపేట గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అభినందించారు. గురువారం ఉదయం గ్రామ సర్పంచ్ పాండుయాదవ్ నేతృత్వంలో పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని కలిశారు. నూతన గ్రామ పంచాయతీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని, గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఇదేస్ఫూర్తితో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకువెళ్ళాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్, పంచాయతీ కార్యదర్శి శివలక్ష్మి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గీతం స్కాలర్ మహేశ్‌కు పీహెడ్‌డీ

పటాన్‌చెరు, ఆగస్టు 18, ప్రభాతవార్త: స్థూపాకారంలో, పై ప్రవాహంలో ఎంహెచ్‌డీ ప్రభావంతో జిగురు స్వభావం కల్గిన ద్రవాల అధ్యయనం అనే అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించిన పటాన్‌చెరు సమీపంలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి మహేశ్ గర్వాందను డాక్టరేట్ వరించింది. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ వంశీకృష్ణ గురువారం ఈ విషయాన్ని వెల్లడించారు. వివిధ శాస్త్రీయ పరిస్థితులను పరిశీలించడం, గొట్టం ద్వారా రెండు వైపులా స్థిరమైన, అక్ష సంబంధమైన ప్రవాహం, క్షితజ సమాంతర సిలిండర్ సమస్యను అధిగమించడం కోసం గణిత నమూనాలను అభివృద్ధి చేసినట్టు ఆయన తెలిపారు. ఇందులో పరిగణించిన నమూనాలు రసాయన, యాంత్రిక, తయారీ ప్రక్రియ, బయోటెక్నాలజీ, బయోమెడికల్, పాలిమర్ పరిశ్రమలలో అధిక ప్రాధాన్యం కలిగి ఉన్నాయని, ఇవి ఇంజనీర్లు, వైద్యులకు ఉపయోగపడుతాయన్నారు. నాన్-న్యూటోనియన్ పరిగణించిన నమూనాలు మనావ కీళ్లలో సినోవియల్ ద్రవాల సమస్యలను పరిష్కరించాయని, గ్లాస్ డిజైనింగ్ జంట ఒత్తిడి, జెఫ్రీ ద్రవాన్ని వివిధ పరిస్థితులలో వివిధ రేఖాగణితం ద్వారా పరిష్కరించవచ్చని రుజువు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. మహేశ్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్‌డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్‌రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ నగేష్, దత్తాత్రి, గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు పేర్కొన్నారు.

నిందితుడు చైల్ సింగ్‌కు ఉరితీయాలి

జహీరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: రాజస్థాన్‌లోని జాలోర్ జిల్లా సురానా గ్రామానికి చెందిన తొమ్మిదేళ్ల బాలుడు ఇందర్‌కుమార్ మేఘ్వాల్‌ను కొట్టిచంపిన మతోన్మాది చైల్‌సింగ్‌ను అరెస్టు చేసి ఉరితీయాలని, రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఆర్‌డిఓకు ఎమ్మార్పీఎస్ మాజీఇంచార్జి అబ్రహం మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం అందచేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ చైల్ సింగ్‌ను ఉరితీయకపోతే తమసత్తా చూపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రాంచందర్, అరుందతి సంఘం నాయకులు శ్రీకాంత్, పద్మశాలి సంఘం రాష్ట్ర యువత కార్యదర్శి జైరాజ్, ముస్లిం సంఘం నాయకులు అఈన్, ఎమ్మార్పీఎస్ నాయకులు జైరాజ్, ఉల్లాస్, నర్సింలు, ప్రేంరాజ్ తదితరులు ఉన్నారు.

నేటి తరానికి స్ఫూర్తిదాయకుడు పాపన్నగౌడ్

చిన్నశంకరంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 372 జయంతి వేడుకలను గురువారం చిన్నశంకరంపేట గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ చౌరస్తా వద్ద పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ ఆనాటి మొగలాయి పాలకులకు, జాగీర్‌దార్లకు దాష్టికాలకు వ్యతిరేఖంగా పోరాడిన ధీరుడని అన్నారు. ఎస్ఐ సుభాష్‌గౌడ్ మాట్లాడుతూ గొప్ప సామాజిక సంస్కర్త పాపన్నగౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, కోడూరి లక్ష్మాగౌడ్, రమేష్‌గౌడ్, సత్యంగౌడ్, రాజ్ కుమార్‌గౌడ్, బుచ్చాగౌడ్, సుంకరి నర్సాగౌడ్, యాదగిరి గౌడ్, వెంకట్ గౌడ్, శేఖర్ గౌడ్, నవీన్ గౌడ్, నరేష్ గౌడ్, సురేష్ గౌడ్, వెంకట్ గౌడ్, కృష్ణాగౌడ్, అక్షయ్ గౌడ్, అశోక్ గౌడ్ తదితరులు ఉన్నారు.

చిన్నశంకరంపేటలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

కొల్చారంలో పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

కొల్చారంలో...

కొల్చారం, ఆగస్టు18 ప్రభాతవార్త: బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగులాయిల దౌర్జన్యాలను ఎదురించి వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ అని, గౌడ సంఘం మండల అధ్యక్షుడు నాయిని వెంకట్‌గౌడ్ అన్నారు. గురువారం కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామంలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొల్చారం నుండి మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై బైక్‌లపై ర్యాలీగా నర్సాపూర్‌లో నిర్వహించే కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గజిని, నాగులగారి మల్లేశంగౌడ్, అశోక్‌గౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, రామకృష్ణగౌడ్, సురేష్‌గౌడ్, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేటలో...

రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 18, ప్రభాతవార్త స్వాతంత్ర సమరయోదుడు సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ చరిత్ర నేటి తరానికి స్ఫూర్తిదాయకమని రామాయంపేట మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ అన్నారు. గురువారం సర్వాయి పాపన్నగౌడ్ 372వ జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలోని పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సర్దార్ సర్వాయి పాపాన్నగౌడ్ జయంతిని నిర్వహించడంపై సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జయసుధ సిబ్బందితో కలిసి పాపన్న విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి, కౌన్సిలర్‌లు బొర్ర అనిల్‌కుమార్, సుందర్‌సింగ్, గజవాడ నాగరాజు, దేమె యాదగిరి, చిలుక గంగాధర్, లక్ష్మాపూర్ ఎంపిటీసి నాగులు, బీసీ సంక్షేమ సంఘం పక్షాన అల్లాడి వెంకటేశం, చిలుక వెంకటేశ్, నాయకులు చంద్రపు కొండల్‌రెడ్డి, చింతల యాదగిరి, దేవుని రాజు, మల్యాల కిషన్, మున్సిపల్ కాలేరు ప్రసాద్‌రావు, గౌడసంఘం సభ్యులు కన్నాపురం ఈశ్వర్‌గౌడ్, మధునాల స్వామిగౌడ్, తుజాల శ్రీనివాస్ గౌడ్, బండారి శ్రీనివాస్‌గౌడ్, కన్నాపురం క్రిష్ణాగౌడ్, కన్నాపురం యాదగిరిగౌడ్, బండారి మధుగౌడ్, బి.మధుగౌడ్, రాజాగౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, మధునాల శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో...

నర్సాపూర్, ఆగస్టు 18, ప్రభాతవార్త: సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ బహుజనుల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తి అని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళ కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గురువారం నర్సాపూర్‌లో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు డి.అశోక్‌గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ వాల్దాస్ మల్లేష్ గౌడ్ అధ్వర్యంలో. నర్సాపూర్ గౌడ సంఘం సభ్యులు పాల్గొనగా సర్దార్ సర్వాఇ పాపన్నగౌడ్ 372 వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో తరిలి వచ్చి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. బైక్ ర్యాలీని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి పాల్గొని బైక్ ర్యాలీని ప్రారంబించారు. ర్యాలీ నర్సాపూర్‌లోని విద్యుత్ సబ్ స్టేషన్ నుండి ప్రారంభమై బస్టాండ్ రోడ్డు మీదుగా సంగారెడ్డి రోడ్డులో గల పాపన్నగౌడ్ విగ్రహం వరకు సాగి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో 90 లక్షలు వ్యయం చేసి గౌడ కమ్యూనిటీ హాలును నిర్మించామని, ఇంకా మిగిలిపోయిన పనులకు 40 లక్షలు త్వరలోనే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ సర్సన్ సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాపన్నగౌడ్ జయంతిని అధికారికంగా జరుపడం చాల సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ గోమారం చంద్రాగౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనసూయ అశోక్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్‌గౌడ్, నర్సాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, కాంగ్రెస్ నాయకులు టిపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ సింగాయిపల్లి గోసి, సంఘం నాయకులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో...

వెల్దుర్తి, ఆగస్టు 18 ప్రభాతవార్త: సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ 372వ జయంతి ఉత్సవాలను గురువారం వెల్దుర్తిలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాపన్నగౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించడం పట్ల సిఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రేణుక ఎల్లమ్మ ఆలయం నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, నాయకులు కృష్ణాగౌడ్, అశోక్‌గౌడ్, కిష్టాగౌడ్, వెంకట్ గౌడ్, శ్రీహరిగౌడ్, సత్య నారాయణగౌడ్, నరేందర్‌గౌడ్, లింగంగౌడ్, బాలాగౌడ్, అశోక్‌గౌడ్, అంజాగౌడ్, శ్రీనివాస్ గౌడ్, సుధాకర్‌గౌడ్, భిక్షపతిగౌడ్, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

రామాయంపేటలో పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

నర్సాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

వెల్దుర్తిలో...

పోట్‌పల్లిలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

సిర్గాపూర్, ఆగస్టు 18 ప్రభాతవార్త: సిర్గాపూర్ మండల పరిధిలోని పోట్‌పల్లి గ్రామంలో గురువారం శ్రీ కృష్ణాష్టమి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ పరాక్‌బాయి మాదవరావు పాటేల్ చిన్నారులతో కలిసి శ్రీ కృష్ణాష్టమి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆట పాటలు నృత్యాలతో చిన్నారులు ఆలంకరించారు. అనంతరం ఆట పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

నారాయణఖేడ్, ఆగస్టు 18 ప్రభాతవార్త: ఎంపీపీ కర్ర చాందీబాయి చౌహాన్‌కు ఇటీవలే శస్త్రచికిత్స జరిగింది. గురువారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి వారి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఎమ్మెల్యేవెంట ఎంపీపీ తనయుడు కర్ర రమేష్ చౌహాన్, మాద్వార్ తండా సర్పంచ్ రాజు మరియు తదితరులు ఉన్నారు.

పంట పోలాలను పరిశీలించిన ఎంపఓ, ఏఈఓ గీత

కంగ్టి, ఆగష్టు 18, ప్రభాతవార్త: భీంరా గ్రామంలో పంట పొలాలను గురువారం వ్యవసాయ అధికారి ప్రవీణ్ చారి, ఏఈఓ గీత పరిశీలించారు. ప్రస్తుతం పత్తి పంటలో ఆశించిన రసం పీల్చు పురుగులు నివారణ చర్యల గురించి రైతులకి తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా పచ్చదోమ, పెనుబంక, తామర పురుగులు అధిక వర్షాలు, పొడి వాతావరణం వంటి కారణల వలన పంటపై వీటి ఉధృతి అధికంగా కనిపిస్తుందని రైతులకు తెలిపారు. నివారణకు గాను అసిటమాప్రైడ్ 0.2 గ్రాముల లీటర్ నీటికి లేదా థయోమితక్సం 0.2 గ్రాములు లీటర్ నీటికి లేదా డైపెన్ థయురాన్ 250 గ్రాములు ఎకరాపై వాటిలో ఏదో ఒక దాన్ని 19:19:19 తో పాటు పిచికారి చేసుకోవడం ద్వారా ఉధృతిని తగ్గించవచ్చు అని వారు రైతులకు తెలియజేయడం జరిగింది.

23న దివ్యాంగులకు బస్ పాస్ మేళ

నాగల్‌గిద్ధ, ఆగస్టు 18, ప్రభాతవార్త:

ఈ నెల23వ తారీఖున మండల కేంద్రమైన నాగల్‌గిద్ధలో దివ్యాంగులకు బస్ పాస్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నారాయణఖేడ్ బస్ డిపో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల ఏకెపి ఏపియం అనంతయ్య అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆదార్ కార్డు జికార్సు పత్రాలతో పాటు ఒక ఫోటో 50 రూపాయలు తీసుకుని ఐకెపి కార్యాలయానికి 11 గంటల వరకు చేరుకోవాలన్నారు. 3వేల రూపాయల పెన్షన్ దారులు ఈ పాసులను తీసుకుని రాష్ట్రంలో 50 శాతం రాయితీతో ఎక్కడినుంచి ఎక్కడికైనా ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించవచ్చన్నారు. పూర్తి వివరాలకు 9441071134ను సంప్రదించాలన్నారు.

మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం

మనూర్, ఆగస్టు 18, ప్రభాతవార్త: ఎస్‌బిఐ ఫౌండేషన్, భవిష్య భారత్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని బోరంచ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి ఆటల పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బాలుర కబడ్డి పోటీల్లో మనూర్ జడ్పిహెచ్ ఎస్ ప్రథమ స్థానంలో నిలువగా బోరంచ జడ్పీహెచ్ఎస్ రెండవ స్థానాన్ని కైవశం చేసుకుంది. వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఇఓ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

చౌటకూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త: మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన షరీఫ్ కుటుంబాన్ని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పరామర్శించారు. టిఆర్ఎస్ నాయకులు ఎండి జాఫర్ తండ్రి ఇటీవల మృతి చెందినట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం గ్రామానికి చేరుకుని షరీఫ్ కుటంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట తహసీల్దార్ కిష్టయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు శివకుమార్, సర్పంచ్ వీరమణిమొగులయ్య, నాయరకులు హరి శంకర్‌గౌడ్, తలారి దేవయ్య తదితరులు ఉన్నారు.

బస్సు పాస్, రిజర్వేషన్ కౌంటర్ ప్రారంభం

సదాశివపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త:

పట్టణంలోని ఆర్టీసీ వారి అధ్వర్యంలో పట్టణ బస్టాండ్‌లో బస్సు పాస్ కౌంటర్, రిజర్వేషన్ కౌంటర్‌ను డిపో మేనేజర్ ఈవి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కౌంటర్ నందు ఫిజికల్ హ్యాండిక్యాప్ బస్సు పాసులు, స్టూడెంట్ బస్సు పాసులు, సీజన్ బస్ పాసులు, స్టూడెంట్ కన్సిషన్ బస్ పాసులు ఇవ్వడం జరుగుతుందన్నారు. రిజర్వేషన్ సదాశివపేట పట్టణం నుండి వివిధ ప్రదేశాలకు రిజర్వేషన్ చేయబడునన్నారు. ఇందులో అసిస్టెంట్(టి) మేనేజర్ నవీన్ యాదవ్, వెంకటేశం, సదాశివపేట బస్టాండ్ కంట్రోలర్ ప్రకాష్, సుధాకర్, కార్గో కౌంటర్ రవి, బస్‌పాస్ కౌంటర్ టి.సాయిలు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన ఏఓ

నాగల్‌గిద్ధ, ఆగస్టు 18, ప్రభాతవార్త: మండలంలోని వల్లూర్ గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పంటలను మండల వ్యవసాయ అధికారి వెంకటేశం గురువారం పరిశీలించారు. పంటల అధిక దిగుబడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు ఏఓ అవగాహన కల్పించారు. రైతులు తాము సాగు చేస్తున్న పంటలను నమోదు చేసుకోవాలని, పంటల నమోదుతో కలిగే ప్రయోజనాలపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏఇఓ మైపాల్, సర్పంచ్ పండరి, రైతులు పునిక్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ఎమ్మెల్యే

మహనీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

-ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట, ఆగస్టు 18 ప్రభాతవార్త: ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గురువారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీజీ కలలను సిఎం కేసీఆర్ నిజం చేస్తున్నాయని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళీ పంతులు, ఎంపీడీవో రియు జుద్దీన్, ఎంఈవో బుచ్చానాయక్, పట్టణ సర్పంచి సత్యనారాయణ, నాయ కులు విగ్రం వేణుగోపాల్‌గౌడ్, ఆర్ఎన్. సంతోష్‌కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ జమ్మి మొక్కను నాటాలి

నిజాంపేట, ఆగస్టు 18 ప్రభాతవార్త: అంతరించిపోతున్న జమ్మి చెట్టును దాని విశిష్టత రీత్యా ప్రతి ఊరిలో ప్రతి గడిలో నాటుకోవాలని జెడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ అన్నారు. గురువారం నస్కల్ గ్రామంలోని పెద్దమ్మ దేవాలయ ప్రాంగణంలో జమ్మి మొక్కను నాటి దాని విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువులు జమ్మి చెట్టును విశేషంగా పూజిస్తారని అన్నారు. కాగా 15 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన కొమ్మాట రమేష్ కుటుంబాన్ని పరామర్శించి రూ. 10

శ్రీచైతన్య స్కూల్‌లో ఘనంగా క్రిష్ణాష్టమి వేడుకలు

ఘనంగా క్రిష్ణాష్టమి వేడుకలు ..

హుస్నాబాద్,ఆగస్టు 18, ప్రభాతవార్త : శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా హుస్నాబాద్‌లోని శ్రీచైతన్య పాఠశాల స్కూల్,శ్రీ సిద్దార్థ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలోనూ విద్యార్థులు కృష్ణుని వేషధారణలో పాల్గొని వేడుకల్లో పాల్గొని అబ్బురపరిచారు. గోపికలు, కృష్ణుని వేషధారణలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూల్‌కు చెందిన మల్లెపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం లక్ష్మణరావు, ఆర్ఐ రాజు, కోఆర్డినేటర్ నాయుడు, ప్రిన్సిపాల్ క్రిష్ణవేణి,డీన్ సతీష్, ఎవో తిరుపతి, ప్రీప్రైమరీ ఇంచార్జి నిరోష, ప్రైమరి ఇంచార్జి అశ్విని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనగా శ్రీసిద్దార్థ పాఠశాలకు చెందిన కరస్పాండెంట్ ఏనుగు రాధా సురేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

యాదవ సంఘం ఆధ్వర్యంలో...

శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

చిన్నకోడూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త : గురువారం యాదవ సంఘం అధ్వర్యంలో మండల అధ్యక్షుడు కన్నెబోయిన రాజుయాదవ్, మండల కమిటీ అధ్యక్షతన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నెబోయిన రాజు యాదవ్ మాట్లాడుతూ శ్రీ కృష్ణుని వారసులం అయినా యాదవులు పాడి పశు సంపద, విద్యా, వ్యవసాయం, పారిశ్రామిక అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కాల్వ ఎల్లయ్య యాదవ్, మాజీ సర్పంచ్ పెరబోయిన శ్రీకాంత్ యాదవ్, బంక పోచయ్య యాదవ్, గుండెల్లి వేణు యాదవ్, సందేబోయిన నాగరాజు యాదవ్,కుల పెద్దలు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల్లో విజయం సాధించిన జూనియర్ కళాశాల

క్రీడాపోటీల్లో విజేతలైన బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు

హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త : జిల్లాస్థాయి కళళాశాల క్రీడోత్సవాల్లో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో హుస్నాబాద్ బాలుర కళాశాల జట్టు విజయం సాధించింది.ఈ విజయం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ దేవస్వామి చిన్నారులను అభినందించారు.కబడ్డీ పోటీల్లో సిద్దిపేట జిల్లాలోని తొగుట కళాశాల జట్టు పోటీపడగా అత్యున్నత ప్రతిభ కనబరిచిన హుస్నాబాద్ జట్టు వియాన్ని సాధించింది.ఈ క్రీడాపోటీలు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సూర్యప్రకాశ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఉపన్యాసకబృందం బండారు ఎల్లాగౌడ్, విద్యాసాగర్‌రెడ్డి, ఎస్ఎస్ రాఉ, వాల్యా, రణధీర్, దేవరాజు, బుర్ర రమేష్, వెంకటముత్యం, దాశివ, రజిని, రాణి, మమత, వెంటేశ్వరస్వామి పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

కొండపాక, ఆగస్టు 18, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహంవేడుకలు కొండపాక మండలంలో అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. గురువారం ఈ కార్యక్రమానికి ఎంపిడిఒ రాంరెడ్డి, ఎంఈఒ శ్రీనివాస్‌రెడ్డి హాజరై ప్రీడం కప్ మండల స్థాయి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పోటీలను వేద ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. కబడ్డీ, రన్నింగ్, షాట్‌పూట్, లాంగ్‌జంప్ అంశాల్లో క్రీడాలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగరాజు, రామచంద్రం, పిడిలు భాస్కర్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, పిఈటిలు సతీష్, బాబు, కరుణశ్రీ, సుశీల, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఎంపిపికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి హరీశ్‌రావు

మర్కుక్, ఆగస్టు 18 (ప్రభాతవార్త): మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు తండ పాండుగౌడ్ జన్మదినం సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును గురువారం ఆయన స్వగృహంలో కలిసి మంత్రి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు ఎంపిపి పాండుగౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అన్ని వర్గాల సంక్షేమమే కెసిఆర్ లక్ష్యం

-గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, ఆగస్టు 18 (ప్రభాతవార్త):

అన్ని వర్గాల అభ్యున్నతి, సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో రజక సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో బంగారు తెలంగాణ నిర్మించుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత అన్ని కులాలను సమానంగా చూస్తున్నారని తెలిపారు. రజక సంఘం భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.10 లక్షలు మంజూరు చేసిందన్నారు. సిఎం కెసిఆర్ ఆశీర్వాదం, మంత్రి హరీశ్‌రావు సహకారం మరువలేనిదన్నారు. రజకుల కోసం ఎండిసి కార్పోరేషన్ ఏర్పాటు చేశారని, అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ఆశయం అన్నారు. అన్ని వృత్తులను ప్రోత్సహిస్తూనే ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సీఎం కెసిఆర్ నిర్విరామంగా పనిచేస్తున్నారన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక అన్నారు. హక్కుల కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. అలాగే రజకులకు ప్రభుత్వం 250 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ఏఈ నాగేందర్, పిఎసిఎస్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి ఆనందం, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, మాజీ కో-ఆప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామొద్దీన్, ఎల్లయ్య, కృష్ణారెడ్డి, ప్రభాకర్, బిక్షపతి, రాంచంద్రం, ముత్యం, నర్సింలు, రవి, స్వామి, కనకయ్యలు పాల్గొన్నారు.

రజక సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న శ్రీనివాస్

రసులాబాద్‌లో పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గౌడసంఘం నేతలు

గుడికందులలో...

కల్లెపల్లిలో పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రసమయి

పాలమాకులలో జయంతి వేడుకలు నిర్వహిస్తున్న గౌడ నాయకులు

కొండపాకలో పాపన్న జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

గజ్వేల్‌లో పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ

వెట్టి విముక్తి కోసం పోరాడిన వీరుడు సర్వాయి పాపన్న

కొమురవెల్లి/నంగునూర్/తొగుట/బెజ్జంకి, ఆగస్టు 18, ప్రభాతవార్త:

రాజరికం ఎవరి అబ్బసొత్తు కాదని బహుజన రాజ్యాధికారం కోసం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అడుగు జాడలో తెలంగాణ గౌడ సోదరులు ముందుకుసాగాలని మాజీ సర్పంచ్ మర్పల్లి రమేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోఇ గుడికందులలో గురువారం నిర్వహించిన సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ తొలి రాజు, బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, దొరల అరాచకాలను, మొగలాయి దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన గౌడ యోధున్ని స్మరించుకోవడం గౌడ బిడ్డల అదృష్టమన్నారు. పాపన్నగౌడ్‌ను స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాధికారం కోసం బహుజన ఐక్య ఉద్యమా లకు గౌడన్నలు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో గుడికందుల గౌడ సంఘం నాయకులు మర్పల్లి ప్రభాకర్ గౌడ్, దూలం బైరాగౌడ్, మర్పల్లి బైరాగౌడ్, కిష్టాగౌడ్, సాయగౌడ్, అంజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాలమాకులలో...

గురువారం పాలమాకుల గ్రామంలో గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 372వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జై గౌడ సేన అధ్యక్షుడు అశోక్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ వీరుడు బడుగు బలహీన వర్గాలకోసం పనిచేసిన వ్యక్తి సర్దార్ పాపన్నగౌడ్ జయంతి వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు రంగు అశోక్‌గౌడ్, ముస్మిర్ పర్శురాములుగౌడ్, రంగు హరీష్‌గౌడ్, రంగు మహేష్‌గౌడ్, సిద్దేశ్వర్‌గౌడ్, దుంబాల శ్రీనివాస్, రాజయ్య, మహేష్, బాల్‌నర్సు, ప్రశాంత్, కనకయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో...

మండల పరిధిలోని రసులాబాద్ గ్రామంలో సర్పంచ్ పచ్చిమట్ల స్వామిగౌడ్ అధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 372వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ స్వామి గౌడ్ మాట్లాడుతూ బహుజనుల కోసం పోరాడి గోల్కొండ కోటను ఏలిన రాజు పాపన్నగౌడ్ అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కృష్ణ, జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింలు, వైస్ ఎంపిపి కాయిత రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాజుగౌడ్, నర్సింలు గౌడ్, కనకయ్యగౌడ్, నరసయ్య, ముదిరాజ్ శ్రీనివాస్, రాజు,స్వామి, కనకయ్య, మల్లయ్య అశోక్, ఎల్లయ్య పాల్గొన్నారు.

బెజ్జంకిలో...

బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన యోధుడు సర్వాయి సర్దార్ పాపన్న అని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు.గురువారం పాపన్నగౌడ్ 372వ జయంతి సందర్భంగా మండల పరిధిలోని కల్లెపల్లి గ్రామంలోగౌడ సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విగ్రహాన్ని అవిష్కరించారు. అనంతరం మండల మండల ప్రజాపరిషత్ కారా ్యలయంలో అయా గ్రామాలకు చెందిన పలువురికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు లింగాల నిర్మల, చెలుకల సబితరాణి, దారం లక్ష్మీ, పాకాల మహిపాల్‌రెడ్డి, కచ్చు రాజయ్య, లక్ష్మారెడ్డి, తిరుపతిరెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్ గుప్తా, మోహన్, దీటి రాజు, శేఖర్‌బాబు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో...

హుస్నాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త : సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా హుస్నాబాద్‌లో కల్లుగీత కార్మికులు బైక్‌ర్యాలీతో పాటు అంబేద్కర్ కూడలిలో జయంతి వేడుకలను నిర వ్హించుకున్నారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న హాజరై పాపయ్యగౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ కార్మిక సంఘం అధ్యక్షులు ఎక్సయిజ్ ఇన్‌స్పెక్టర్ దామోదర్,తహసీల్దార్ మహేష్, జెఎస్ఆర్ వృక్షప్రసాదదాత జన్నపురెడ్డి సురేం దర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్, సంఘ నాయకులు పచ్చిమట్ల శ్రీకాంత్‌గౌడ్,పూదరి వరప్రసాద్ గౌడ్, మాటూరి గోపిగౌడ్,మాటూరి ప్రేమ్‌కుమార్‌గౌడ్, బత్తిని శ్రీకాంత్‌గౌడ్, బొమ్మగాని రజినీకాంత్‌గైడ్, సంఘం నాయకులు యూత్ నాయకులు హాజరయ్యారు.

కొండపాక మండలంలో...

కొండపాక, ఆగస్టు 18, ప్రభాతవార్త : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 372వ జయంతి వేడుకలను మండల పరిధిలోని కుకునూరుపల్లిలో గౌడ యువజన సంఘం, కొండపాక, మంగోల్‌లో సర్పంచ్ కిరణ్‌కుమార్, దుద్దెడలో సర్పంచ్ అరెపల్లి మహదేవ్‌గౌడ్, సిర్సనగండ్ల, అంకిరెడ్డిపల్లి సర్పంచ్ బడేకోల్ లావణ్య నర్సింలు ఆధ్వర్యంలో గురువారం ఆయన చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌చందర్‌గౌడ్ మాట్లాడుతూ సాధారణ కుటుంబలో పుట్టిన పాపన్నగౌడ్ చిన్న తనంలోనే వెట్టిచాకిరి విముక్తి కోసం, బలవంతపు పన్నుల వసులుకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు పెద్దంకుల శ్రీనివాస్,పిస్క అమరేందర్, భూములు గౌడ్, కాసం నవీన్, బోడపట్ల ఐలం, బాలాగౌడ్ మాజీ ఎంపిపి కనకయ్య, కాంగ్రెస్ నాయకుడు విజయ్‌కుమార్, జంజిరపు నర్సింలు, బిక్షపతి, సుదర్శన్, వార్డు మెంబర్లు, ఎంపిటిసీ బాలాజీ, ఉప సర్పంచ్ అంజనేయులు, పిల్లి నాగులు, ఆయా గ్రామాల్లోని గౌడ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కల్లుగీత కార్మికులు

గజ్వేల్ పట్టణంలో...

గజ్వేల్, ఆగస్టు 18 (ప్రభాతవార్త): పట్టణంలో గురువారం ఇందిరాపార్కు చౌరస్తా వద్ద సర్వాయిపాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకొని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, గీతా కార్మిక సంఘం అధ్యక్షుడు లింగంగారి రాజాగౌడ్‌లు పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గీతా కార్మిక సంఘం అధ్యక్షుడు లింగంగారి రాజాగౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, స్థానిక కౌన్సిలర్ బబ్బూరి రజిత గౌడ్, గౌడ సంఘం నాయకులు నక్క రాములుగౌడ్, పంజాల రాజుగౌడ్, బాలమల్లయ్యగౌడ్, మల్లేశంగౌడ్,

ఒటాబంధీని రద్దు చేయాలి

కొండపాక, ఆగస్టు 18, ప్రభాతవార్త : ఒటాబందీ ప్రకారమే విఆర్ఎల ఉద్యోగాలు కొనసాగించాలని తహసీల్దార్ కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒటాబందీ హక్కుదారులైన సిర్సనగండ్ల, జప్తినాచారం, మర్పడ్గ, పలువురు నిరసన తెలుపుతూ అన్నారు. కొంతమంది స్వార్థ ప్రయోజనల కోసం ఒటాబందీ విఆర్ఎ ఉద్యోగాలలో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నో కుటుంబాలు ఒటాబంధీ ప్రకారం పనిచేసి కుటుంబాలను పోషించుకుంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఒకరి పేరునే క్రమబద్ధికరిస్తామంటు ఎంతోమంది ఒటాబంధీదారుల నోట్లో మట్టికొడుతున్నారని మండిపడ్డారు. వారసత్వ ఉద్యోగాలు కావాలంటు తమ స్వార్థం కోసం కొంతమంది రోడ్డు ఎక్కారని అగ్రహం వ్యక్తం చేశారు. ఒటాబంధీ ప్రకారం పనిచేసిన వారికి తమ ఖాతనుండి డబ్బులు తీసి ఇవ్వడానికి ఇబ్బందులు పెడుతున్నరని అవేదన వ్యక్తం చేశారు. ఒటాబంధీని రద్దుచేసి పాత పద్ధతినే కొనసాగించాలన్నారు. ఒటాబంధీ పేరుతో ఒకేవ్యక్తి లాభం చేకుర్చడం సరికాదన్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకొని ఒటాబంధీదారులకు న్యాయం చేయలని డిమాండ్ చేశారు.

పిజి కళాశాలకు సొంత భవన నిర్మాణం చేపడతాం

ఓయు డైరక్టర్ జయప్రకాష్‌రావు

నర్సాపూర్, ఆగస్టు 18, ప్రభాతవార్త: నర్సాపూర్‌లో అద్దె భవనంలో కొనసాగుతున్న పిజీ కాళాశాలకు నూతనంగా స్వంత భవన నిర్మాణాన్ని చేపడతామని ఓయు డైరక్టర్ జయప్రకాష్‌రావు తెలిపారు.స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా నర్సాపూర్ పట్టణంలోని ఓయు పిజీ కళాశాల లో ఓయు డైరక్టర్ జయప్రకాష్‌రావు అధ్వర్యంలో వజ్రోత్సవాలను నిర్వహించారు. ఇందులో బాగంగా విధ్యార్థులతో కలిసి ఓయు పిజీ కళాశాల నుండి బస్టాండ్ రోడ్డు మీదుగా అంబెద్కర్ చౌరస్తా వరకు ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా ఓయు డైరక్టర్ జయప్రకాష్‌రావు మాట్లాడుతూ.స్వంత పిజీ కళాశాల భవన నిర్మాణానికి త్వరలోనే స్థలాన్ని పరిశీలిస్తున్నామని ఆయన వెల్లడించారు.విధ్యార్థుల చదువు , నాణ్యత ప్రమాణాల దృష్ట్యా కళాశాల భవనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక సిబ్బంది, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

చిన్నశంకరంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త: నేడు(శుక్రవారం) మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గణేష్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మీ అధ్యక్షతన మధ్యాహ్నం 2 గంటలకు సర్వసభ్య సమావేశం జరుగుతుందని, సర్పంచులు, ఎంపీటీసీలు అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఆయన సూచించారు.

మద్యానికి బానిసైన వ్యక్తి ఆత్మహత్య

జహీరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: మధ్యానికి బానిసైన వ్యక్తి ఆతహ్మత్య చేసుకున్న సంఘటన బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీకాంత కథనం ప్రకారం... అల్లీపూర్ గ్రామానికి చెందిన రాయికోడ్ వీరేశం(40) చిన్న కుమారుడు మృతి చెందాడన్నారు. వీరేశం భార్యతో ఏదో ఒక విషయంలో తరుచూ గొడవలు జరుగుతూ ఉండటంతో భార్య పుట్టింటికి వెళ్లిపోయిందన్నారు. కుమారుడు చనిపోవడం, భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో తాగుడుకు అలవాటు పడటంలో మధ్యానికి బానిసైనాడు. బుధవారం మధ్యం సేవించి ఇంట్లో దూలానికి చీరతో ఉరిపెట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మృతుని తల్లి ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ వివరించారు.

రైలు కింద పడి వ్యక్తి మృతి

జహీరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: రైలు కింద పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం పట్టణంలో చోటు చేసుకుంది. వికారాబాద్ రైల్వే పోలీసుస్టేషన్ అధికారి కథనం ప్రకారం... ఉదయం సాయినగర్ షిరిడి నుంచి విజయవాడ వైపు వెళుతున్న 17207 నంబరు గల రైలు చుక్‌చుక్ మంటూ పరుగులు వెళుతుండగా ఝురాసంగం మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన దూదేకుల బందెల్లి (21) పరుగెత్తూకుంటూ వచ్చి రైలు కిందపడ్డాడన్నారు. మృతుడు గత 10 రోజుల నుంచి ఎవరితో మాట్లాడకుండా ఒంటరిగా కూర్చుని దిగాలు చెందుతూ భోజనం చేయకుండా మానసికంగా భాదపడుతూ గురువారం ఆతన్మహత్య చేసుకున్నాడన్నారు. కేసు విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

మర్క సురేష్‌ను సన్మానిస్తున్న స్థానిక సంఘం సభ్యులు

రామాయంపేటకు చేరుకున్న సగరజాతి మహాపాదయాత్ర

రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 18, ప్రభాతవార్త

సగరజాతి ఐక్యత కోసం భాగ్యనగరం నుండి అయోధ్యకు బయలుదేరిన మహాపాదయాత్ర బుధవారం రాత్రి రామాయంపేట పట్టణానికి చేరుకుంది. సగరులంతా ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని, అందుకు జాతి మొత్తం ఒకే తాటిపైకి రావాలనే సంకల్పంతో కులదైవమైన శ్రీరాముడి భవ్యమందిరం అయోధ్యకు పాదయాత్ర చేస్తానని మొక్కుకున్న తెలంగాణ రాష్ట్ర సగర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మర్క సురేష్ సగర ఈనెల 15న మహాపాదయాత్రను భాగ్యనగరంలోని అంజయ్యనగర్ సగరసంఘ భవన్‌నుండి ప్రారంభించారు. సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్‌సగర చేతులమీదుగా ప్రారంభమైన ఈ పాదయాత్ర బుధవారం రామాయంపేట పట్టణానికి చేరుకోగానే స్థానిక సగర సంఘం సభ్యులంతా ఆయనకు ఘనస్వాగతం పలికారు. జై శ్రీరాం...జై జై శ్రీరాం, జై సగర...జై జై సగర, జై భగీరథ....జైజై భగీరథ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ఊరేగింపుగా వచ్చి శ్రీ చిత్తారమ్మ దేవాలయానికి చేరుకున్నారు. అక్కడ పాదయాత్ర చేస్తున్న మర్క సురేష్ సగరతో పాటు ఆయనతో పాదయాత్రలో పాల్గొన్న పలువురికి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మర్క సురేష్ సగర మాట్లాడుతూ సగర జాతి ఐక్యత కావాలని కులదైవమైన శ్రీరాముడిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సగరసంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మర్కు దత్తుసగర, జిల్లా యువజన గౌరవ అధ్యక్షుడు మర్కు నగేష్ సగర, జిల్లా ఉపాధ్యక్షుడు రామారపు యాదగిరి సగర, స్థానిక సంఘ అధ్యక్షుడు దోమకొండ చిన్న సిద్దరాములు సగర, ఉపాధ్యక్షుడు దోమకొండ శ్రీనివాస్ సగర, కార్యవర్గ సభ్యులు మెక్కొండ క్రిష్ణ సగర, దేశాయిపేట నాగభూషణం సగర, దోమకొండ యాదగిరి సగర, మర్కు అజేష్ సగర, మెక్కొండ గంగాధర్ సగర, రామారపు పోచయ్య సగర, రామారపు ముత్యాలు సగర, మర్కు బాలరాజ్ సగర, మహిళా విభాగం పక్షాన మర్కు లావణ్య, యువజన సంఘం నాయకులు దోమకొండ చిన్న శ్రీనివాస్ సగర, మెక్కొండ వంశీ సగర, దోమకొండ విజయ్ సగర, అజయ్ సగర, రిషిప్రీతం సగర, నిఖిల్ సగర తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

ములుగు, ఆగస్టు 18 (ప్రభాతవార్త): మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, మహిళా సాధికారతే లక్ష్యంగా రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ ముందుకు సాగుతుందని అధ్యక్షుడు ఏనుగు బాపురెడ్డి అన్నారు. ములుగు మండల పరిధిలోని అన్నసాగర్ గ్రామంలో గురువారం పేదింటి మహిళలకు రోటరీక్లబ్ ఆఫ్ గజ్వేల్ వారు అధ్యక్షుడు ఏనుగు బాపురెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టుమిషన్‌లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీక్లబ్ గ్రామీణ వికాస్ యోజన చైర్మన్ చంటి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందితే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని, స్వశక్తితో మహిళలు అనుకున్న దానిని సాధించగలరని ఆయన అన్నారు. రోటరీక్లబ్ ద్వారా పేద ప్రజలకు సేవ చేయడం రోటరీ క్లబ్‌లో ఉన్న సభ్యులు అందరూ అదృష్టంగా భావించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాబుగౌడ్, ట్రెజరర్ నర్సింహారెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ కర్ణాకర్‌రెడ్డి, పూర్వ అధ్యక్షుడు మల్లారెడ్డి, జగదీశ్వర్, సభ్యులు లింగారెడ్డి, కృష్ణారెడ్డి, సాయిరెడ్డి, బాల్‌రాజ్, నాగులు, శ్రీనివాస్‌గౌడ్, వెంకటరెడ్డి, మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బెజ్జంకి, ఆగస్టు 18, ప్రభాతవార్త: మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన రైతు కనగండ్ల బాబు ఇటీవల మృతి చెందగా గురువారం బిజెపి నాయకులు దాచారం గ్రామ ఎంపిటిసి కొలిపాక రాజు బాధిత కుటుంబీకులను పరామర్శించారు. ఈ సందర్భంగా 50 కిలలో బియ్యం అందజేశారు. అయన వెంట నాయకులు బూర్గుల నితిన్‌రావ్, లక్ష్మణ్, దీటి రాజు, మొండయ్య, వరప్రసాద్, బాబు, మురళి తదితరులు ఉన్నారు.

25వ రోజుకు చేరిన విఆర్ఎల నిరవధిక సమ్మె

చిన్నకోడూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త :

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట విఆర్ఎలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారంతో 25వ రోజుకూ చేరుకుంది. ఈ సందర్భంగా విఆర్ఎల జెఎసి మండల చైర్మన్ శ్రీశైలం, జిల్లా కో చైర్మన్ అరుట్ల బా

సంగారెడ్డిలో రాజా రామ్‌మోహన్‌రాయ్ జయంతి

సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 18, ప్రభాతవార్త: మహిళలు ముందడుగు వేయ్యాలని నేను ఉన్నాను అంటూ భరోసా ఇచ్చిన మన రాజారామ్ మోహన్ రాయ్ 250వ జయంతి మహోత్సవ కార్యక్రమాన్ని గురువారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ నరహరిరెడ్డి సమక్షంలో జెడ్పిచైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మిరవి, తారా కళాశాల ప్రిన్సిపల్, గ్రంథాలయ సిబ్బంది చేతుల మీదుగా జాతీయ జెండాలను ఊపి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీలకు ఆటలపోటీలు నిర్వహించి, బహుమతులను ప్రధానం చేశారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

హత్నూర, ఆగస్టు 18, ప్రభాతవార్త: నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారంతో టీఆర్ఎస్ నాయకులు ఎండి అజీజ్, దౌల్తాబాద్ గ్రామానికి చెందిన కి.శే. ఉప్పరి శంకర్, నిర్మల కు 60 వేలు, పిల్లముల మశిదు కు 16,000 రూపాయ సీఎంఆర్ఎఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

12 జ్యోతిర్లింగాలను సైకిల్‌పై దర్శించుకున్న సంజీవ్ కుమార్

పటాన్‌చెరు, ఆగస్టు 18, ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండల పరిధిలో ఇస్నాపూర్ గ్రామానికి చెందిన చీలమంతుల సంజీవ్ కుమార్ 12 జ్యోతిర్లింగాలను సైకిల్‌పై వెళ్లి దర్శించుకున్నారు. గురువారం ఇస్నాపూర్‌లోని తన నివాసానికి సంజీవ్ కుమార్ చేరుకున్నారు. సైనిల్‌పైన 9 రాష్ట్రాలు తిరిగి 12 జ్యోతిర్లింగాలను దర్శించుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఆరువేల కిలోమీటర్లు సైకిల్‌పై మహా సైకిల్‌యాత్ర కొనసాగించారని తెలిపారు. మే 19న హైదరాబాద్ నుండి ద్వాదశ జ్యోతిర్లింగ మహాయాత్రను సైకిల్‌పై ప్రారంభించాడు. సైకిల్ యాత్రలో 20 మంది తెలంగాణ భక్తులు పాల్గొన్నారు. పటాన్‌చెరు నుంచి సైకిల్ యాత్రలో మరో భక్తుడు అంబటి భాస్కర్ పాల్గొన్నారు. ఇస్నాపూర్ చౌరస్తాలో బసవేశ్వరుని విగ్రహం వద్ద సంజీవ్ కుమార్‌కు మిత్రులు స్వాగతం పలికి అతనికి శాలువాలతో సన్మానించారు. జ్యోతిర్లింగాల సైకిల్ యాత్ర దిగ్విజయంగా ముగించుకొని స్వస్థలానికి చేరుకున్న సంజీవ్‌కుమార్ ను పలువురు అభినందించి, సన్మానించారు.

నూతన పరిశ్రమ ప్రారంభం

జిన్నారం, ఆగస్టు 18, ప్రభాతవార్త: బొల్లారం మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పడిన గ్లోబల్ బయోమాస్ బ్రీక్యూట్స్ పరిశ్రమను గురువారం రోజు బొల్లారం మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్ రంగారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కోలన్‌బాల్‌రెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ వి చంద్రారెడ్డి, పరిశ్రమ యాజమాన్యం 3వ వార్డు కౌన్సిలర్ టి సాయికిరణ్‌రెడ్డి, కౌనిసలర్ బీరప్ప, స్థానిక నాయకులు వి యాదిరెడ్డి, టీ రవీందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, కేజెఆర్ ఆనంద్, క్రిష్ణరెడ్డి, టి తిరుపతిరెడ్డి, రాఘవేంద్రరెడ్డి, బి తిరుపతిరెడ్డి, ఉదయ్, కిరణ్, పి మల్లేష్‌రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

75 వజ్రోత్సవాల్లో భాగంగా ఆటల పోటీలు

మునిపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త: భారత స్వతంత్ర 75 వజ్రోత్సవాల సందర్భంగా మండలంలోని ఆయా విద్యార్థులకు మునిపల్లిలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు ఆటల పోటీలను మునిపల్లి ఎంపీపీ గౌడిగామ శైలజశివశంకర్, జెడ్పీటీసీ పైతర మీనాక్షిసాయికుమార్, తాహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో రమేష్‌చంద్ర కులకర్ణి ల చేతుల మీదుగా ఈ ఆటపోటీలను గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వజ్రోత్సవాల సందర్భంగా ఆటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు చూపించిన చొరవ అభినందనీయంగా ఉన్నదని, గెలిచినవారు పై ఆటల పోటీల్లో పాల్గొని వారి ప్రతిభను చాటాలని, ఓడిన వారు సైతం మళ్లీ గెలవాలనే పట్టుదలతో ముందుకు సాగి, గెలిచితీరాలని విద్యార్థులను ఉద్దేశించి వారు అన్నారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, మెమెంటోలను వారు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి ఎంఈఓ దశరథ్, మోడల్ స్కూల్ పిటి మన్సూర్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపన ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

రామచంద్రాపురం, ఆగస్టు 18, ప్రభాతవార్త: ఈ నెల 23, 24 తేదీలలో తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల తండాలో నిర్వహించనున్న జగదాంబ భవాని, సంత్ సేవాలల్ మహారాజ్ దేవాయాల్లో నిర్వహించనున్న విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాల ఆహ్వాన పత్రికను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన భవాని మాత, సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయాల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బి రాములు గౌడ్, ఆయల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అల్లాదుర్గం తహసీల్దార్‌గా తులసీరాం

అల్లాదుర్గం, ఆగస్టు 18, ప్రభాతవార్త: మెదక్ జిల్లా అల్లాదుర్గం తాహసిల్దార్‌గా తులసిరాం గురువారం నాడు నూతన బాధ్యతలు స్వీకరించారు. అల్లాదుర్గంలో ఉన్న తాహసిల్దార్ యునూస్ మహమ్మద్‌ను మెదక్ కలెక్టర్ కార్యాలయానికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా నూతన తాహసిల్దార్ తులసీరాం మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ భూ సమస్యల పట్ల వెంటనే స్పందించి, ప్రజలకు సలహాలు, సూచనలు అందిస్తూ విధులను నిర్వహిస్తామని అన్నారు. మండలంలోని ప్రజలు, రైతులు ఎలాంటి సమస్యలు వచ్చిన నేరుగా తన దృష్టికితీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

గుమ్మడిదల, ఆగస్టు 18, ప్రభాతవార్త: పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దోమడగు గ్రామానికి చెందిన బైండ్ల నర్సమ్మ వృద్ధాప్యంతో చనిపోయినందుకు వారి కుటుంబానికి రూ. 10 వేల ఆర్థికసాయాన్ని సర్పంచ్ అభిశెట్టి రాజశేఖర్ చేతుల మీదుగా గురువారం బాధిత కుటుంబీకులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు రాంరెడ్డి, నవీన్‌రెడ్డి, రాజు, కో-ఆప్షన్ సభ్యులు మహిపాల్‌రెడ్డి, గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షులు మురళి, నాయకులు శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, అప్సర్ పాల్గొన్నారు.

జాతీయ బిసి సంఘం కార్యవర్గ సభ్యుడిగా రాజ్‌కుమార్

తాండూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త : తాండూరు నియోజకవర్గ బీసీ సంఘం కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్‌ను జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యునిగా నియమించారు. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షే మ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గురువారం తాండూరు నియోజకవర్గ కన్వీనర్ రాజ్‌కుమార్‌ను జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాజ్‌కుమార్‌కు జాతీయ కార్యవర్గంలో చోటు దక్కడంపై పలువురు బీసీ కుల సంఘాల నాయకులు, యువకులు రాజ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ షుకూర్ ఆధ్వర్యంలో పలువురు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడతూ.. తాండూరు ప్రాంతం లో బీసీలకు అందిస్తున్న సేవలను గుర్తించిన జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య తనకు జాతీయ స్థాయి కార్యవర్గంలో చోటు కల్పించడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో బీసీల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, గుండు, చంద్రశేఖర్, బీసీ మహిళా అధ్యక్షురాలు నాయికోటి జ్యోతి, సంఘం ప్రధాన కార్యదర్శి రాము, నాయకులు టైలర్ రమేష్, వివిధ మండలాల అధ్యక్షులు లక్ష్మణ చారీ, నరేందర్ ముదిరాజ్, బసంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌గౌడ్, రాధాకృ ష్ణ, మీడియా ఇంచార్జ్ బస్సు, వివిధ కుల సంఘాల నాయకులు పరమేశ్వర్, నరసింహ, నవీన్, నరహరి, మహేందర్, సత్య నారాయణ, రాజు, అనిల్, అజయ్, మంతన్‌గౌడ్ అశోక్, సమీర్ పాల్గొన్నారు.

విఆర్ఎల సమ్మెకు మద్దతు తెలిపిన కాంగ్రెస్

చౌడపూర్ ఆగస్టు18,ప్రభాతవార్త : మండల కేంద్రంలో 25 రోజులుగా కొనసాగుతున్న వీఆర్ఏ ల సమ్మెకు చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపింది. 25రోజులుగా విఆర్ఎలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వంలో చలనం రావడం లేదని ,అసెంబ్లీలో ముఖ్య మంత్రి కెసిఆర్ వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని విఆర్ఎల సమస్యలను పరిష్కరించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్, కృష్ణారెడ్డి, రాము, విఆర్ఎల సంఘం అధ్యక్షుడు లక్ష్మయ్య, రమేష్, బి.వెంకటేష్, వీఆర్ఏలు పాల్గొన్నారు.

ఘనంగా పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

నారాయణఖేడ్, ఆగస్టు 18 ప్రభాతవార్త: బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 372వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఖేడ్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గౌడ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా గురువారం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి కల్లు గీత కార్మిక సంఘం అంజాగౌడ్, నారాయణఖేడ్ డివిజన్ కల్లుగీత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గౌడ కులస్థులు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంజాగౌడ్ మాట్లాడుతూ పాపన్నగౌడ్ బహుజనుల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రాంచందర్‌గౌడ్, ఖేడ్ డివిజన్ గౌరవ అధ్యక్షులు నరసింహగౌడ్, సంఘం డివిజన్ అధ్యక్షులు భూమ గౌడ్, రాజుగౌడ్, రామాగౌడ్, బాలాగౌడ్ పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో...

అమీన్‌పూర్, ఆగస్టు 18, ప్రభాతవార్త: బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 372 వ జన్మదిన వేడుకలు బహుజన సమాజ్ పార్టీ సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్పీ శ్రేణులు పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఓంప్రకాష్ మాట్లాడుతూ ధైర్యం, తెగింపులు పాపన్న గౌడ్‌కి మారుపేరని అనాడు ముస్లీం రాజులు ప్రజలపై విధించే పన్నులకు వ్యతిరేకంగా వారితో పోరాడి ప్రజలకి పన్నుల భారం నుండి విముక్తి చేశాడని సర్వాయి పాపన్నగౌడ్ ఎందరికో స్ఫూర్తి దాయకమైన వ్యక్తి అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు గొల్ల సతీష్, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

సదాశివపేటలో...

సదాశివపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 372వ జయంతి సందర్భంగా సదాశివపేట నిజాంపూర్ రోడ్డు ఐటిఐలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన గౌడన్నలు...నంబర్‌వన్ సొసైటి అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి జరుపుతున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సదాశివపేట పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పూరి కృష్ణగౌడ్, ఎర్ర రమేష్, ఎర్ర వీరేందర్, ఎర్ర నర్సిములు, కొప్పూరి రఘుగౌడ్, పెద్ద నర్సిములుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, మల్లేశంగౌడ్, కనిగిరి ధనుంజయ్ పాల్గొన్నారు.

చౌటకూరులో...

చౌటకూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 372వ జయంతి వేడుకలను చౌటకూరులో గురువారం ఘనంగా జరుపుకున్నారు. పాపన్నగైడ్ చిత్రపటాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే క్రాంతికిరణ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న చేసిన సాహసాలను కొనియాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిష్టయ్య, సర్పంచ్ వీరమణి మొగులయ్య, ఎంపిటిసి సభ్యులు సరిత భూపాల్‌రెడ్డి, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు శివకుమార్, నాయకులు తలారి దేవయ్య, శంకర్‌గౌడ్, అశోక్, ఈశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

సంగారెడ్డిలో...

సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 18, ప్రభాతవార్త: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 372వ జయంతిని గురువారం సంగారెడ్డిలోని ఐబీలో తెలంగాణ కల్లుగీత కార్మికసంఘం, జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఐబి నుండి పెద్ద ఎత్తున్న బైక్ ర్యాలీని ప్రారంభించి పాత బస్టాండ్, పోతిరెడ్డిపల్లి చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్రకార్యదర్శి రమేష్‌గౌడ్ మాట్లాడుతూ ఆనాడు పాపన్న చేసిన పోరాట స్ఫూర్తితో మనమందరం మన హక్కుల సాధన కోసం పోరాటం చేస్తూ శ్రామిక రాజ్యం స్థాపనకై ఉద్యమించాని కల్లుగీత, గౌడ సోదరులకు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నక్క నాగరాజ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు గౌడ్, మాజీ జెడ్పీటీసీ మనోహర్ గౌడ్, జిల్లా ఉపాధ్యాక్షులు జంగన్న గౌడ్, రాములు గౌడ్, హనుమంతు గౌడ్, మాజీ జెడ్పీటీసీ మల్ల గౌడ్, గౌడ సంఘం, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేశం గౌడ్, ప్రజా సంఘాల నాయకులు మాణిక్యం, రామారావు, చంద్రయ్య స్వామి, కుమ్మరి సాయిలు, అనంతయ్య సార్ తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

ఖేడ్‌లో పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

హత్నూరలో...

హత్నూర, ఆగస్టు 18, ప్రభాతవార్త: హత్నూరలో గురువారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 372వ జయంతిని పురస్కరించుకొని హత్నూర కల్లుగీత కార్మికులు, గౌడ సంఘం నాయకులు హత్నూరలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన బాటలోనే అందరూ నడవాలని, ఆయన సేసిన సేవలను ఎనలేనివని వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో హత్నూర మండల కల్లుగీత కార్మికులు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో పాపన్నగౌడ్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

సదాశివపేటలో పాపన్నగౌడ్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

చౌటకూరులో సర్వాయి పాపన్నకు నివాళులర్పిస్తున్న దృశ్యం

బండి సంజయ్‌ని కలిసి సంఘీభావం ప్రకటించిన ఓబిసి సెల్ నాయకులు

శంషాబాద్ ఆగస్టు18,ప్రభాతవార్త : మూడవ విడత ప్రజా సంగ్రామ యాత్ర చేపట్టిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని జిల్లా ఓబి సి సెల్ నాయకులు గురువారం కలిసి యాత్రకు సంఘీబా వం తెలిపారు. వరంగల్ జిల్లా జనగామ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న సంజయ్ కుమార్‌ను గురువారం ఉద యం కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. శంషాబాద్ మండ ల ఓబిసి సెల్ నాయకుడు అనగోనే భాస్కర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దుద్దారా లక్ష్మీ నారాయణ, ప్రధాన కార్యద ర్శి ఉపాధ్యక్షుడు నాన్నవాళ్ల కుమార్ యాదవ్, మండే కు మార్ యాదవ్, భకీ కుమార్ ,రవి యాదవ్, తొంట యాద య్య, శంకర్ సింగ్, తదితరులు బండి సంజయ్‌ని పాదయా త్రలో కలుసుకున్నారు.

ధర్మగిరి క్షేత్రంలో అన్నదాన కార్యక్రమం

శంషాబాద్ ఆగస్టు18,ప్రభాతవార్త : శంషాబాద్ పట్టణం లోని ప్రముఖ పుణ్యక్షేతం శ్రీ ధర్మగిరి సాయిబాబా ఆల యంలో భక్తులకు గురువారం అన్నదానం చేశారు. ఆలయ ఫౌండర్ చైర్మన్ ధరణి మాత ట్రస్ట్ బోర్డు సభ్యులు దత్త సాయి ఆధ్వర్యంలో గురువారం వందలాదిమంది భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. శ్రావణమాసం గురువారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి శ్రీ సాయి బాబా ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ధరణి మాత భక్తులకు మంగళ శాసనాలు అందజేశారు. శ్రావణ గురువా రం కావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

10వ తరగతి పరీక్షలలో 10 జిపిఏ సాధించాలి

పెద్దేముల్, ఆగస్టు 18, ప్రభాతవార్త: పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షలలో 10 జిపిఏ సాధించాలని శుభప్రద్ పటేల్ యువసేన సభ్యులు ఇందూరు కుర్వ బాలు, శ్రీశైలం అన్నారు. గురువారం పెద్దే ముల్ మండలంలోని గొట్లపల్లి మాడల్‌స్కూల్‌లో చదువుతున్న సుమారు 100 మంది పదవ తరగతి విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర బీసి కమీషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ గిఫ్ట్ఏ స్మైల్‌లో భాగంగా నోట్ బుక్కులను పంపిణీ చేసా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుకొని 10వ తరగతి ఫలితాలలో 10 జిపిఏ సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురా వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గాయత్రి, ఉపాధ్యాయులు రవిందర్, ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

తాండూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త : లయన్స్‌క్లబ్ తాం డూరు శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిం చడం జరుగుతుందని క్లబ్ తాండూరు శాఖ అధ్యక్షులు జహీర్ అహ్మద్, కార్యదర్శి రొంపల్లి సంతోష్‌కుమార్ తెలి పారు. లయన్స్‌క్లబ్ తాండూరు శాఖ ఆధ్వర్యంలో సాధూ రాం కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి సౌజన్యంతో ప్రతి 15రోజులకు ఒకసారి తాండూరు పట్టణంలోని డాక్టర్ సతీష్‌బాబు ఆసుపత్రిలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిం చడం జరుగుతుందని పేర్కొన్నారు. అవసరం ఉన్న వారికి కంటి ఆపరేషన్‌లు కూడ నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఇందులో భాగంగా గురువారం తాండూరులో 16మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలి పారు. అదేవిదంగా గత వారం పరీక్షలు నిర్వహించిన 16 మందికి కంటి ఆపరేషన్ కోసం హైదరాబాద్‌కు తీసు కువెళ్లడం జరిగిందని వివరించారు. లయన్స్‌క్లబ్ ఆధ్వ ర్యంలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా ఆప రేషన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో క్లబ్ తాండూరు శాఖ అధ్యక్షులు జహీర్ అహ్మద్, కార్యదర్శి రొంపల్లి సంతోష్‌కుమార్‌తో పాటు కోశాధికారి యూసఫ్, సీనియర్ సభ్యులు సల్లా దామోదర్, ఓంప్రకాష్ సోమాని, రామానుజ సోనీ, జయశ్రీ దివాటే, వీర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గుండ్లపోచంపల్లిలో ఆటల పోటీలు

**మేడ్చల్, ఆగస్టు 18. ప్రభాతవార్త ఃఃః